నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని గొట్లగట్టు మండల కేంద్రమైన కొనకనిమెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రలపరిధిలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలు కస్తూరిబా బాలికల పాఠశాలలోని 8995 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాల్సి ఉండగా 8719 మంది విద్యార్థులకు గురువారం మాత్రలు మింగించినట్లు వైద్యాధికారులు ఎస్పీ బాలయ్య బి పృథ్వి రాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ నరేంద్ర డాక్టర్ సురేఖ సిహెచ్ ఓ రత్నమ్మ పీహెచ్ఎస్ శైలజ హెల్త్ సూపర్వైజర్ ప్రతాప్ రెడ్డి హెచ్ వి శ్యామలాదేవి ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

ఘనంగా మాజీ మంత్రి శిద్దా జన్మదినం

విశాలాంధ్ర-దర్శి : మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు జన్మదిన వేడుకలు ను అయన అభిమానులు దర్శిలో అట్టహాసంగా నిర్వహించారు పట్టణంలోని ప్రధాన విధుల్లో ఆయన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. శిద్దా పుట్టినరోజు సందర్భంగా దర్శి కురిచేడు రోడ్డులోని శ్రీ షిర్డీ సాయి బాబా వృద్దుల ఆశ్రమంలో అన్నదానం చేశారు. పండ్లు, మిఠాయిలు, 50కేజీలు బియ్యని అందచేశారు. వృద్దులకు శిద్దా కార్యాలయం మేనేజర్ మందాది సుబ్బారావు బట్టలు పంపిణీ చేశారు. శ్రీ ప్రసనంజనేయ స్వామి దేవాలయంలో కొబ్బరికాయ లు కొట్టి పూజలు నిర్వహించారు. అభిమానులు మధ్య కేక్ కట్ చేశారు. నగర పంచాయతీ కార్మికులుకు బట్టలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దర్శి నుండి అభిమానులు, నాయకులు చీమకుర్తికి బయలు దేరి వెళ్లారు.

నా భూమి - నా దేశం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం చిన్న ఇర్లపాడు, చీరల దిన్నె గ్రామంలో గురువారం నా భూమి నా దేశం (మేరీ మట్టి మేర దేశ్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మల్లికార్జునరావు, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం శిలాఫలకాలు ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వీరులకు వందనం పాటించి జాతీయ జెండాను ఎగురవేశారు. మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణ చేయాలని సూచించారు. అధికారులు గ్రామాల్లో ఉన్న మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ షారోన్, పిఓపిఆర్డి అన్నమ్మ, పంచాయతీ సెక్రెటరీ రాజేష్, ఈసీ జహీర్ భాషా, టెక్నికల్ అసిస్టెంట్ నారాయణమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పట్టు పరిశ్రమలో వైఎస్సార్ పెట్టుబడి

విశాలాంధ్ర-తాళ్లూరు : పట్టు పరిశ్రమ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వైయస్సార్ పెట్టుబడి కార్యక్రమం చేపట్టినట్లు ప్రకాశం జిల్లా పట్టు పరిశ్రమ అధికారి సుజయ్ కుమార్ అన్నారు. మండలంలోని నాగంబొట్లవారిపాలెం గ్రామంలో గురువారం పట్టు పరిశ్రమ అభివృద్ధిపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధికారి సుజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టుపురుగుల పెంపకం, మల్బరీ తోటల పెంపుదల, షెడ్ల నిర్మాణం, ఇతర అంశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పట్టు పరిశ్రమను అభివృద్ధిపరిచే రైతులకు పెట్టుబడి అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ అంజిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు నాయక్, శ్రీను, రైతులు, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మాగుంట సహకారంతో సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-తాళ్లూరు : ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి ఆయన తనయుడు యువ నాయకులు యువ పారిశ్రామికవేత్త మాగుంట రాఘవరెడ్డి సొంత నిధులతో మండలంలోని బెల్లంకొండవారిపాలెం గ్రామంలో సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటడం, అనవసరపు ముళ్ళ చెట్లను తొలగించడం, చెట్లు వేసిన తదుపరి ఆ గుంటలను పూడ్చి రహదారులను ప్రమా దాలు లేకుండా సక్రమంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామంలో ఇలాంటి పనులను నిర్వహించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి కృషిచేసిన ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, యువ పారిశ్రామికవేత్త మాగుంట రాఘవరెడ్డిలకు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి పి.మధుసూదన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ వైసీపీ సీనియర్ నాయకులు పి నారాయణ రెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ గువ్వల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు అభినందనలు తెలిపారు. గ్రామ వైసీపీ నాయకులు అంజిరెడ్డి, ఇతర గ్రామస్తులు, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు.

కదిరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ శాసనసభ్యులు, కావలి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు కదిరి బాబురావు జన్మదిన వేడుకలను గురువారం మహిళా నాయకురాలు షేక్ లూనా జబీన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అశ్విని హాస్పిటల్ నందు లూనా జబీన్, డాక్టర్. గద్దె ఏడుకొండలు, నాగి సాయి కుమార్ లతో కలిసి రోగులకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు కేక్‌లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ప్రజాసేవ, సమాజసేవ లక్ష్యంగా పని చేస్తున్న కదిరి బాబురావు అన్న సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందిం చాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రమాదకరంగా గ్రానైట్ రాళ్ల తరలింపు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో పగటిపూట ప్రధాన రహదారి గుండా గ్రానైట్ రాళ్ల తరలింపు ప్రమాదకరంగా మారింది. గ్రానైట్ రాళ్ల తరలింపులో గ్రానైట్ యాజమాన్యాలు జాగ్రత్తలు పాటించకుండా లారీల్లో కొండలాంటి రాళ్లను ప్రధాన రహదారి గుండా వాహనాల ట్రాఫిక్‌లో తరలిస్తుండటంతో ద్విచక్ర వాహన చోదకులు, ఆటో డ్రైవర్లు బెంబేలెత్తిపోతున్నారు. ఎక్కడ గ్రానైట్ రాళ్లు లారీ నుంచి కింద పడతాయోనని భయాందోళనకు గురవుతున్నారు. అధిక ఓవర్ లోడ్ వాహనాలు రోడ్లమీదకి రావటం వల్ల ప్రమాదాలకు గురై అవకాశ ముందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగటిపూట ఓవర్ లోడ్ వాహనాలను రోడ్లమీదకి ఎలా అనుమతించారని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతిరోజు పగటిపూట కనిగిరి చర్చి సెంటర్లో పదుల సంఖ్యలో గ్రానైట్ రాళ్ల తరలింపు యధేచ్ఛగా సాగుతుంది. గ్రానైట్ రాళ్ల తరలింపు ప్రక్రియలో చర్చి సెంటర్, ఒంగోలు బస్టాండ్ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగితే నరకం చూడాల్సి వస్తుందని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పగటిపూట ఓవర్ లోడ్ గ్రానైట్ లారీలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా తరలిస్తున్న గ్రానైట్ రాళ్లు

వార్డు సభ్యుల ఉపఎన్నికకు నామినేషన్ల స్వీకరణ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలంలోని వంగపాడు, గురువాజీపేట పంచాయతీలోని రెండు వార్డులకు గురువారం ఎన్నికల అధికారులు యువి నారాయణ, డివి సుబ్బారావుల నామినేషన్లను స్వీకరించారు. ఎన్నికల అధికారులు చెప్పిన వివరాల మేరకు వంగపాడు పంచాయతీలోని ఆరవ వార్డు (జనరల్ మహిళలకు కేటాయించబడింది). ఈ వార్డుకు నామినేషన్ పాత కుంట మనోజ్ఞ నామినేషన్ వేశారు. గురువాజిపేట పంచాయతీలోని రెండో వార్డు జనరల్ మహిళకు కేటాయించగా ముగ్గురు మహిళలు నామి నేషన్లు వేశారు. రెక్కల లక్ష్మమ్మ, రెక్కల సుశీల, మడతల కోటమ్మ నామినేషన్లు వేశారు. నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. వార్డు సభ్యుల ఉప ఎన్నికకు నామినేషన్ల ఉపసంహరణ ఈనెల 14వ తేదీ నిర్ణయించడం జరిగిందని ఈనెల 19వ తేదీ వార్డు సభ్యులు ఉప ఎన్నిక జరుగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు.

ఏకగ్రీవమైన వంగపాడు పంచాయతీ వార్డు సభ్యుని ఉపఎన్నిక

వంగపాడు పంచాయతీలోని ఆరో వార్డు ఉప ఎన్నికకు ఒకే ఒక్క నామినేషన్ దాఖలు అయింది. ఇనామినేషన్ను వంగపాడుకు చెందిన పాత కుంట మనోజ్ఞ వైఎస్ఆర్ సీపీ పార్టీ తరఫున నామినేషన్ వేశారు. అయితే వార్డు సభ్యుల ఉపఎన్నిక ఏకగ్రీవం కావటానికి వంగపాడు ఎంపిటిసి మడతల హజరతమ్మ, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, సర్పంచ్ తిరుపతయ్య, వైఎస్ సర్పంచ్ సిద్ధారెడ్డి కృషి చేయడంతో వార్డు సభ్యుని ఎన్నిక ఏకగ్రీవమైంది.

నర్సరీలో విత్తనాల నారును అందించాలి

ఉద్యాన శాఖ అధికారి ఎం.అంజలి బాయి

విశాలాంధ్ర-కనిగిరి : నర్సరీలో నాణ్యమైన విత్తనాల నారును అందించాలని, నర్సరీల యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కనిగిరి ఉద్యాన శాఖ అధికారి అంజలి బాయి అన్నారు. గురువారం కనిగిరి మండలంలోని తక్కెళ్ళపాడు, మాచవరం, చీనీర్లపాడు గ్రామాల్లో ఉన్న ఎనిమిది నర్సరీలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి అంజలి బాయి నర్సరీ యజమానులతో మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి తీసుకొని నర్సరీలు ఏర్పాటు చేసుకోవాలని విత్తనాల రసీదులు, నారు మొక్కల స్టాకు, కొనుగోలు అమ్మకం వంటి బిల్లులు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. నర్సరీలు రిజిస్ట్రేషన్ చేయించు కోపోతే సత్వరమే వాటిని రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని లేకుంటే వాటిని రద్దు చేస్తామన్నారు. నర్సరీలో రైతులకు మొక్కలు విక్రయించే సమయంలో రసీదులు ఇవ్వాలన్నారు. నాణ్యమైన విత్తనాలను వినియోగించాలని అక్రమాలకు పాలు పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యల్లమందారెడ్డి శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : శ్రమజీవుల హక్కుల సాధన కోసం పోరాటమే ఊపిరిగా, అలుపెరగని వీరోచిత పోరాటాలు చేసిన ఆదర్శ కమ్యూనిస్టు, త్యాగధనుడు, స్వాతంత్ర సమర యోధులు, సీపీఐ పూర్వ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ గుజ్జుల యల్లమందారెడ్డి శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవేంద్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో గుజ్జుల యల్లమందారెడ్డి శతజయంతి ఉత్సవాల గోడపత్రికలను సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం నిరంతరం అలుపెరగని పోరాటాలు చేశారని ఆయన అన్నారు. జిల్లాలోని సీపీఐ నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, గుజ్జుల యల్ల మందారెడ్డి, సరళాదేవి గార్ల బంధుమిత్రులు, అభిమానులు, ఇతర వామపక్ష అభిమానులు, మేధావులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు మొగిలి వెంకటేశ్వర్లు, యోగయ్య, వెంకట శివయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రేపు పామూరులో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పామూరు : మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మమ్మీ డాడీ సెంటర్ లోని పద్మావతి అతిథి గృహం నందు ఉదయం గం.9.00 లకు మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు వారిచే ఉచిత వైద్య శిబిరము ప్రారంభమగును. ఇందులో భాగంగా బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలు ఉచితం గా చేయబడును. మరియు 45 సం.లు నుండి 60 స ం.లు మహిళలకు క్యాన్సర్ కి సంబందించిన పాప్స్ మీయర్ (రు.2500/- విలువ గల) పరీక్షలు ఉచితంగా చేయబడును. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మానవత సంస్థ ప్రతినిధులు కోరుచున్నారు.

పూరి గుడిసె దగ్ధం

8 మేకపిల్లలు మృతి

కట్టుబట్టలతో మిగిలిన బాధితులు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రమాదవశాత్తు నిప్పులు ఎగసి మంటలు చెలరేగి పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మండలంలోని గారపెంట చెంచుగూడెం లో మంగళవారం రాత్రి జరిగింది.గారపెంట చెంచుగూడెం కు చెందిన తాటి.అంకాలయ్య చాలా రోజుల నుండి తన చేనులో నివాస ముంటున్నాడు. యధాప్రకారం అంకాలయ్య భార్య వంటచేసి, అనంతరం కుటుంబం చెనులో పనులకు వెళ్లారు. ప్రమాదవ శాత్తు నిప్పురవ్వ లు ఎగసి మంటలు చెలరేగి గుడిసె పూర్తిగా కాలిపోయింది. మంటల్లో ఎనిమిది మేకపిల్లలు మృతి చెందాయి. ఇంట్లో వున్న నగదు, సర్టిఫికెట్లు, బట్టలు పూర్తిగా కాలిపోయి, కట్టుబట్టలతో మిగిలారు. ప్రభు త్వం తమను ఆదుకోవాలని బాధిత కుటుంబం రోధిస్తోంది.

జీ తెలుగులో నిండు నూరేళ్ల సావాసం కొత్త సీరియల్ ప్రారంభం

విశాలాంధ్ర - ఒంగోలు : తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచడంలో తిరుగులేని ఛానల్‌గా పేరుగాంచిన జీ తెలుగు. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్‌తో ఆకట్టు కుంటూ మరో సరికొత్త సీరియల్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోందని జీ తెలుగు ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ప్రేక్షకు లకు అసలైన వినోదాన్ని అందించడంలో ముందుండే జీ తెలుగు సరికొత్త కథనాలు, ఆలోచింపజేసే ఇతివృత్తాలతో ఆసక్తికర మలుపులతో సాగే సీరియల్స్‌ను అందిస్తూ అలరిస్తోందన్నారు. వినోదాన్ని రెట్టింపు చేసేందుకు మరో ఆసక్తికరమైన కథతో సాగే సీరియల్ ను ప్రసారం చేస్తుందన్నారు. ఓ సైనికుడి జీవితంలో ఊహించని మలుపులతో సాగే కథ నిండు నూరేళ్ల సావాసం', సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుందని తెలిపారు. ఆగస్టు 14 నుంచి వచ్చే నిండు నూరేళ్ల సావాసం ప్రతీ ఒక్కరూ చూడాలని నటి పల్లవి గౌడ కోరారు.

సంస్థ రక్షణ, ఏజెంట్ల భద్రత కోరుతూ ఎల్ఐసీ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) ని దెబ్బతీసే విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని, సంస్థను నిరంతరం లాభాల బాటలో ఉంచేందుకు కృషి చేస్తున్న ఏజెంట్ల భద్రత, సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఏఓఐ) ఆధ్వర్యంలో గురువారం నాడు ఒంగోలు ఎల్ఐసి మెయిన్ బ్రాంచ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి ఎల్ఐసి ఎఓఐ ఒంగోలు బ్రాంచ్ అధ్యక్షులు ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి లో తీసుకొస్తున్న సంస్కరణలు సంస్థకు హాని చేసే విధంగా ఉన్నాయన్నారు దీనివల్ల ఉద్యోగులు, ఏజెంట్లు, పాలసీదారులు నష్టపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓఐ నాయకులు బి. వెంకట్రావు, కె.వి.కె ప్రసాద్, బసవయ్య, కే. వీరభద్రరావు, పి. శ్రీనివాసరావు, టి. సుధాకర్, సిహెచ్. నరసింహారావు, డి. పురుషోత్తమరావు, ఎన్. హనుమంతరావు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి 14 వరకు ఆజాద్ కా అమృత మహోత్సవ్

విశాలాంధ్ర-తాళ్లూరు : ఈ నెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలందు ఆజాద్ కా అమృత మహోత్సవ్ వేడుకలు నిర్వహించాలని ఇంచార్జ్ ఎంపీడీవో వై శ్రీనివాసరావు తెలిపారు. ఆగస్టు 15న స్వాతంత్ర వేడుకలు నిర్వహించే సందర్భంగా రాష్ట్ర అధికారులు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అన్ని సచివాలయాల పరిధిలో 11వ తేదీ నుండి ఆజాద్ కా అమృత మహోత్సవ్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు .11వ తేదీన మన్నేపల్లి, రామభద్రాపురం, తాళ్లూరు, వెలుగు వారి పాలెం గ్రామాలలో, 12వ తేదీన బెల్లంకొండ వారి పాలెం, కొర్రపాటి వారి పాలెం, లక్కవరం, శివరామపురం గ్రామాలలో, 13వ తేదీ మాధవరం, నాగం బొట్లవారిపాలెం, తురక పాలెం, విఠలాపురం గ్రామాలలో, 14వ తేదీ బొద్దికూరపాడు, తూర్పు గంగవరం ,మల్కాపురం గ్రామాలలో సచివాలయాల వద్ద వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. నా భూమి నా దేశం, నేలతల్లికి వందనం, వీరులకు వందనం, తదితర కార్యక్రమాలు ఆజాద్ కా అమృత మహోత్సవ్‌లో భాగంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. సచివాలయాల సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ఎస్ సిబ్బందితో కలిసి గ్రామ కార్యదర్శులు సమన్వయంగా ఈ కార్య క్రమాలను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని వివిధ పంచాయతీలలోని 5 వార్డు సభ్యులకు జరిగే ఉప ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. నామినేషన్ చివరి రోజు 5 వార్డులకు గాను 8 నామినేషన్లు దాఖలైనట్లు ఇంచార్జి ఎంపీడీఓ సాంబశివరావు తెలిపారు. అక్కపల్లి 1, ఎంపీచెరువు 3, చెట్టిచర్ల 1, పెద్ద ఓబినేనిపల్లి 1, ఖాజీపురం 2 నామినేషన్లు వచ్చాయన్నారు. స్టేజ్ ఆఫీసర్స్ ఎం.రామచంద్రారెడ్డి, కె.తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

రికార్డులు..రూంలో పెట్టి తాళాలు వేసుకొని వెళ్లారు

- మాన్యువల్ సెలవు చీటి లేకుండానే గైర్హాజరు
- అన్నం, పప్పు బాగాలేదని ఆగ్రహం
- కేజీబీవీ ప్రిన్సిపాల్‌కు మెమో జారీ
- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు పద్మావతి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలకేంద్రమైన పుల్లలచెరువులోని కెజిబివి పాఠశాలను రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని రూములను, టాయిలెట్లను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అటెండెన్స్‌తో పాటు అన్ని రిజిస్టర్లను తనిఖీ చేయాలని కమిషన్ సభ్యురాలు అడగ్గా, రికార్డులన్ని రూంలో ఉన్నాయని, రూమ్‌కు తాళాలు వేసి ప్రిన్సిపాల్ వెళ్లిందని సిబ్బంది చెప్పగా, ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. బయట ఉండాల్సిన రికార్డులను రూంలో పెట్టి తాళాలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. మాన్యువల్‌గా సెలవు చీటీ రాయకుండా వెళ్లడమేంటని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన పథకంలో చేసిన పప్పులో ఆకుకూరలు లేవని ఇలా ఎందుకు చేశారని వంట మనుషులను ఆమె ప్రశ్నించి అసహనం వ్యక్తం చేశారు. కంప్లైంట్ పుస్తకం దాచడంపై ఆమె అసహనం వ్యక్తంచేశారు. అన్నంతినేటప్పుడు పిల్లల వద్ద వాటర్ బాటిల్స్ ఎందుకు లేవని ప్రశ్నించారు. రాత్రి సమయాల్లో తాగునీరు అందుబాటులో వుండడంలేదని విద్యార్థినిలు ఆమెకు ఫిర్యాదుచేశారు. పాఠశాల వెనుకవైపు దుర్వాసన వస్తుందని ఆమె దృష్టికి తేగా ఆమె పాఠశాల వెనుకవైపు ప్రాంతాన్ని పరిశీలించారు. దుర్వాసనతో పిల్లలకు రోగాలు వచ్చే అవకాశముందని అన్నారు. టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. పాఠశాలలో తాగునీరు, పాఠశాల వెనుకవైపు శుభ్రం చేయాలని ఆమె ఈవోఆర్డీ బాలు నాయక్‌ను ఆదేశించారు. ఆమె అడిగిన వాటికి సరైన సమాధానాలు రాకపోవడంతో ఆమె సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కమీషన్ సభ్యురాలు పద్మావతి విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలు, అంగన్వాడికేంద్రాలు తనిఖీ చేసేందుకు మండలానికి వచ్చానన్నారు. కెజిబివి పాఠశాలలో వసతులు సరిగాలేవని విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు కమీషన్ ఫిర్యాదుచేసారని, అందుకే ఈరోజు పాఠశాల తనిఖీకి వచ్చానని ఆమె తెలిపారు. పాఠశాలలో రికార్డులు, కంప్లెయింట్ పుస్తకాలు ప్రిన్సిపాల్ రూమ్ లో దాచిపెట్టారని, మాన్యువల్‌గా సెలవు చీటి రాయకుండానే పాఠశాల విధులకు రాలేదని ఆమె తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో ఈ రోజు వండిన వంటలు సరిగాలేవన్నారు. పప్పులో ఆకుకూర లేకుండా చేశారన్నారు. టాయిలెట్లను సరిగా శుభ్రం చేయలేదని ఆమె అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కు మెమో జారీ చేస్తున్నట్లు ఆమె విలేకరులకు తెలిపారు. పిడికిటివానిపల్లి హైస్కూల్, చాపలమడుగులో అంగన్వాడికేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆల్ బెండజాల్ మాత్రలను ఆమె పంపిణీచేశారు. జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు నీలిమా వంశీలత, సీడీపీవో పద్మావతి, ఎంఈవో 1 శామ్యూల్ జాన్, ఎంఈవో 2 ఇందిరా ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శివలక్ష్మి పాల్గొన్నారు.

జీజీహెచ్ (రిమ్స్)కు వీల్ చైర్స్ బహూకరణ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పేదలకు వైద్యం అందించే విజయంలో కీలకపాత్ర వహిస్తున్న జిజిహెచ్ వైద్య బృందాన్ని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు అభినందించారు. శిద్దా రాఘవరావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జ్యోతి గ్రానైట్ మరియు జ్యోతి క్వార్ట్ సర్ఫేస్ వారు జిజిహెచ్‌కు బహూకరించిన 10 వీల్ చైర్స్‌ను శిద్దా రాఘవరావు చేతులమీదుగా డాక్టర్ భగవాన్ నాయక్, డాక్టర్ చైతన్య వర్మ అందుకున్నారు. ఈ సంధ్బంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిగా వున్న సమయంలో తరుచుగా రిమ్స్‌కు వచ్చేవాడినని శిద్దా రాఘవరావు డాక్టర్లతో అన్నారు. ఈ కార్యక్రమంలో యువ పారిశ్రామిక వేత్త సుధీర్ బాబు, జ్యోతి క్వార్ట్ సర్ఫేస్ సీఓఓ ఎం శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ నీటి రంగంలో వినూత్న సాంకేతిక వాడకంపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో నీటి రంగంలో స్టార్ట్ అప్ కంపెనీలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన "ఇండియా వాటర్ పిచ్ పైలట్ స్కేల్ స్టార్ట్ అప్ కాంక్లేవ్" కార్యక్రమ నిర్వహణ గురించి, ప్రారంభ సమా వేశాలకు వచ్చిన స్టార్ట్ అప్‌లకు నిధులు మంజూరు గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో అడిగిన ప్రశ్నించారు.దీనికి కేంద్ర గృహ నిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల శాఖ సహాయక మంత్రి కౌశల్ కిశోరే సమా దానమిస్తూ దేశంలో పట్టణ నీటి రంగంలో సవాళ్ళను పరిష్కరించడానికి, వినూత్న సాంకేతిక పరిష్కారాలను అందిం చడానికి ఆసక్తిగల మరియు అర్హతగల స్టార్ట్ అప్ కంపెనీలను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర గృహ నిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల శాఖ "ఇండియా వాటర్ పిచ్ పైలట్ స్కేల్ స్టార్ట్ అప్ కాంక్లేవ్" కార్యక్రమాన్ని నిర్వహించు చున్నదని, ప్రతి స్టార్ట్ అప్ కు కార్యక్రమానికి రూ.20 లక్షలు ఇవ్వబడునని తెలిపారు. మొత్తం 221 దరఖాస్తులు రాగా, అందులో 76 స్టార్ట్ అప్ కంపెనీ లను నిర్వహణ భాగస్వాములుగా ఆమోదించి నీటి భద్రతపై 9-9-2022 తేదీ సమావేశానికి ఎన్నిక కాబడ్డారని, దీనికి ప్రతి స్టార్ట్ అప్ కు రూ 5 లక్షల తోపాటు ప్రశంశా పత్రం ఇవ్వబడునని మరియు అందులో 37స్టార్ట్ అప్ కంపెనీలు పట్టణ నీటి రంగంలో న పనిచేయుచున్నాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

వార్డు సభ్యుల ఎన్నికకు ముగిసిన నామినేషన్లు

విశాలాంధ్ర-పీసీపల్లి : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెదచెర్లోపల్లి మండలంలో ఇటీవల కాలంలో ఖాళీ అయిన వార్డు సభ్యుల స్థానాలకు ఉపఎన్నికల నోటీసు జారీ చేయడంతో 8వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. శుక్రవారం నామినేషన్లకు తుది గడువు కావడంతో పెదఅలవలపాడు ఒకటో వార్డునకు 1 నామినేషన్, పెద్ద ఇర్లపాడు 4 వార్డుకు నాలుగు నామినేషన్లు, గుంటుపల్లి 3వ వార్డుకు 8 నామినేషన్లతో కలుపుకొని మొత్తం 13 నామినేషన్లు దాఖలు అయ్యాయని అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలియజేశారు.

అంతర్జాతీయ ఆర్యవైశ్య మహాసభ జాయింట్ సెక్రటరీగా పోలేపల్లి

విశాలాంధ్ర-మార్కాపురం : అంతర్జాతీయ ఆర్యవైశ్య మహాసభకు ఏపి రాష్ట్రం నుండి జాయింట్ సెక్రటరీగా మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం నుండి పోలేపల్లి జనార్థన్ నియమితులయ్యారు. ఈ మేరకు జనార్థన్‌కు అంతర్జాతీయ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణాను అధికారికంగా ఉత్తర్వులు అందాయి. జనార్థన్ ప్రస్తుతం వాసవి సత్రముల సముదాయం కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అంతర్జాతీయ కమిటీకి జాయింట్ సెక్రటరీగా నియమితులలైన జనార్థన్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జనార్థన్ మాట్లాడుతూ ఆర్య వైశ్య సమజాభివృద్ధి కోసం శాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు.

రామకృష్ణారెడ్డిని పరామర్శించిన టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం అలసందలపల్లె గ్రామంలో ఆనారోగ్యంతో బాధపడుతూ చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకొనుచున్న బిజ్జం రామకృష్ణారెడ్డిని గిద్దలూరు టిడిపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి వారి నివాసానికి వెళ్ళి, పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు బీజేపీ వినతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలం కటాకనిపల్లె ఎస్సీపాలెంలో గత నెలరోజుల నుండి నీళ్లు లేక ఇబ్బంది పడుతుంటే అక్కడున్న నాయకులు ప్రజల్ని పట్టించుకోక కిలోమీటర్లు నడిచి వాటర్ మోసుకోవాల్సి ఉన్న పరిస్థితి దాపురించిందని అక్కడ ప్రజలు వాపోతు న్నారు. ఈ విషయాన్ని గమనించిన బీజేపీ నాయకులు మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అంబటి అల్లు రెడ్డి,పార్టీ నాయకులు, అందరూ కలిసి ఆ ఊరిని సందర్శించి వాళ్ల సమస్యలు తెలుసుకుని గురువారం ఒంగోల్ ఆర్‌డి ప్లేసు ఎస్సీని కలవడం జరిగింది. పడుతున్న కష్టాలు బాధలన్నీ, అధికారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. దాన్ని పరిశీలించి వెంటనే దోర్నాల మండలం ఏఈకి, ఆర్డర్ వేయడం వల్ల వెంటనే వాటర్ ట్యాంకులు గ్రామానికి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ సింగా ప్రసాద్, కటకం పల్లె గ్రామ ప్రజలు బిజెపి నాయకులు కార్యకర్తలు, వి లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొని కలవడం జరిగింది.

నులి పురుగుల దినోత్సవం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రభుత్వం అందించే ఉచిత ఆరోగ్య సేవలను ఉపయోగించుకొని విద్యార్థులు వారి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని మండల విద్యా శాఖ అధికారి నాయక్ తెలిపారు. గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ దోర్నాల నందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు సిహెచ్ వెంకటయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు బి.మస్తాన్ నాయక్, కొండలరావు పాల్గొన్నారు. ఎంఈఓ మస్తాన్, మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత ఆరోగ్య సేవలను ఉపయోగించు కొని విద్యార్థులు వారి ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. దోర్నాల గ్రామపంచాయతీ సెక్రటరీ మోహన్ రావ ఉపాధ్యాయులు మందగిరి వర్ధన్ వెంకటేశ్వర్లు దేవ మని విజయ కుమారి ఆదిలక్ష్మి ఆశా వర్కర్ ప్రావిణ్య పాల్గొన్నారు.

కలెక్టర్ ఆఫీస్‌కు తరలిన సర్పంచ్‌లు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ నందు సర్పంచుల నిధులు దారి మళ్లిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై దగ్గుపాటి పురందేశ్వరి పిలుపుమేరకు ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున ధర్నాకు వెళ్లడం జరిగింది. అందులో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జ్ సింగ ప్రసాద్ పిలుపుమేరకు గురువారం దోర్నాల మండలం నుంచి మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి నాయకత్వంలో ధర్నాకు భారీ ఎత్తున తరలి వెళ్లడం జరిగింది అని తెలిపారు.

ఘనంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు పుట్టినరోజు

- ఆత్మీయుల కోలాహలం నడుమ చిమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో వేడుకలు
- వెల్లువలా ఉప్పొంగిన అభిమానం శుభాకాంక్షలు తెలిపేందుకు దర్శి నియోజకవర్గం నుండి భారీగా తరలి వచ్చిన అభిమానులు
- గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ.గిరి ఆధ్వర్యంలో భారీ కేక్ ఏర్పాటు
- అభిమాన నాయకుడికి షిర్డీ నుండి ప్రత్యేకంగా తెప్పించిన గంధపు మాల, గజమాలతో సత్కారం
- పుట్టిన రోజు వేడుకల్లో పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు
- పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ
- శుభాకాంక్షలు తెలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకట రెడ్డి

విశాలాంధ్ర - ఒంగోలు : మాజీమంత్రి శిద్దా రాఘవరావు పుట్టినరోజు వేడుకలు గురువారం శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా జరిగాయి. గోల్డెన్ గ్రానైట్ ఏ.గిరి ఆధ్వర్యంలో పుట్టినరోజు ఏర్పాట్లు మిన్నంటాయి. తమ అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా సుధీర్ కుమార్‌లకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభం,మంగళ వాయిద్యాల తో స్వాగతం పలికారు.అనంతరం అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గోల్డెన్ గ్రానైట్ ఏ.గిరి ఆధ్వర్యంలో ఆలయ ఇంచార్జ్ ఎమ్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేశారు.షిర్డీ నుండి ప్రత్యేకంగా తెప్పించిన గంధపు మాలను ఏగిరి దంపతుల ఆధ్వర్యంలో శిద్దా రాఘవరావు దంపతులకు విశేష ఆకర్షణగా నిలిచింది.

మాజీమంత్రి శిద్దా రాఘవరావు పుట్టినరోజు సందర్భంగా గోల్డెన్ గ్రానైట్ ఏ.గిరి ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలు అందరి మన్ననలు పొందాయి. చిమకుర్తి పరిసర ప్రాంతాలకి చెందిన ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థులు సుమారు 150 మందికి నోట్ బుక్స్‌ను శిద్దా రాఘవరావు విద్యార్థులకు అందచేసి మానవత్వం చాటు కున్నారు. అంతే కాకుండా చిమకుర్తికి చెందిన ఎస్.కె.ఆర్ బధిరధుల పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందచేసి కట్ చేషి తమ దయా గుణాన్ని మరో సారి చాటుకున్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

గోల్డెన్ గ్రానైట్ ఏ గిరి ఆధ్వర్యంలో చీమకుర్తి కి చెందిన పారిశుద్ధ్య కార్మికులకు పెద్ద ఎత్తున నూతన వస్త్రాలు శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ కార్మికులకు అందచేశారు.

ఔత్సాహిక క్రికెట్ టీమ్స్‌కు క్రికెట్ కిట్స్ అందచేసిన యువ నాయకులు శిద్దా సుధీర్ కుమార్

మాజీమంత్రి శిద్దా రాఘవరావు జన్మదినం సందర్భంగా ఔత్సాహిక క్రికెట్ క్రీడాకారుల టీమ్స్ క్రికెట్ కిట్స్‌ను శిద్దా సుధీర్ అందించారు. ఈ సందర్భంగా శిద్దా సుధీర్ కుమార్ మాట్లాడుతూ క్రీడా అభివృద్ధికి తాము చేయుతను అందించే కార్యక్రమంలో భాగంగా నాన్న గారి పుట్టినరోజు సందర్భంగా యువతకు క్రికెట్ కిట్స్ అందించామని తెలిపారు.క్రీడాకారులు వివిధ పోటీలలో పాల్గొని విజయం పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు సుధీర్ కుమార్ తెలిపారు. అనంతరం జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ ఎమ్.శివ రామ్ వారి సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను శిద్దా దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ కట్ చేశారు. అనంతరం జ్యోతి గ్రానైట్ ఆధ్వర్యంలో ఎమ్.శివ రామ్ ఏర్పాటు చేసిన 10 వీల్ ఛైర్స్ శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ చేతుల మీదగా రిమ్స్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.భగవాన్ నాయక్, పి.ఎస్ ఆర్.ఎమ్.ఓ.డా. చైతన్య వర్మ అందుకున్నారు. డా.భగవాన్ నాయక్ మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా శిద్దా రాఘవరావు గారు రిమ్స్ హాస్పిటల్ కు వీల్ ఛైర్స్ బహూకరించడం అభినందనీయమని అన్నారు. అనారోగ్యంతో హాస్పిటల్ కు వచ్చిన పేదలకు ఈ వీల్ ఛైర్స్ ఎంతో ఉపయోగపడుతయాని డాక్టర్ తెలిపారు.అడిగిన వెంటనే వీల్ ఛైర్స్ అందించి తన దాతృత్వాన్ని చటుక్కున మాజీమంత్రి శిద్దా రాఘవరావు గారికి,శిద్దా సుధీర్ కుమార్ కు,జ్యోతి గ్రానైట్ సి ఓ.ఓ.ఎమ్.శివ రామ్ కు డా.భగవాన్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ఇంచార్జ్.ఎమ్. వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో శిద్దా రాఘవరావు దంపతులకు పూల కిరీటం బహూకరించి తమ అభిమానం చాటుకున్నారు. అభిమానుల ఆత్మీయ శు భాకాంక్షలు సందర్భంగా చిమకుర్తి హరిహర క్షేత్రం సందడిగా మారింది.చిమకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖులు, ముఖ్యంగా దర్శి నియోజకవర్గం నుండి అభిమానులు భారీగా తరలి వచ్చారు. తమ నాయకుడు శిద్దా రాఘవరావు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే కదిరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు జన్మదిన వేడుకలను జమకాల మాధవరావు ఆధ్వర్యంలో గురువారం సీఎస్ పురం మండలంలోని విభైలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కదిరి అభిమానులు, గ్రామస్థుల హర్షద్వానాల మధ్య కేక్ కట్ చేసి కదిరి బాబురావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జమకాల మాధవరావు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న సుమారు 70మంది విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కదిరి అభిమానులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ, ఉద్యాన కళాశాలలో ఘనంగా కదిరి బాబురావు జన్మదినం :

కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు జన్మదిన వేడుకలను సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహి ంచారు. వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది హర్షద్వానాల మధ్యా కేక్ కట్ చేసి కదిరి బాబురావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ముత్తుముల సమక్షంలో 20 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో కంభం పట్టణంలోని, అర్బన్ కాలనీకి చెందిన 20 బీసి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి, అశోక్ రెడ్డి గారి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన కాకర్ల పుల్లయ్య, సిరిగిరి రాజశేఖర్, తుమ్మల వెంకటేశ్వర్లు, సిరిగిరి వెంకటేశ్వర్లు, సిరిగిరి రాజుకుమార్, తుమ్మల వెంకటసుబ్బయ్య, తుమ్మల సుబ్బారావు, తుమ్మల హరిబాబు, హరీష్, కాకర్ల వాసురావు, కాకర్ల సురేష్, పిన్నంశెట్టి వెంకటేశ్వర్లు, కాకర్ల ఆంజనేయులు, సిరిగిరి కాశీ రావు, నన్నూరి హరిబాబు, పోలేపల్లి నాగరాజు, తుమ్మల వెంకటయ్య, సిరిగిరి తిరుపతయ్య, ఈశ్వరయ్య పంతులు, మరియు మండల అధ్యక్షులు తోట శ్రీను, ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి మల్లికార్జున, గుర్రం రాజు, నూరుల్లా ఖాద్రి, పాల్వాయి మురళీ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-తాళ్లూరు : జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన తాళ్లూరు, తూర్పు గంగవరం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఇతర సామాజిక ప్రదేశాల నందు గురువారం ఆల్బెండజోల్ మాత్రలను అందించారు. తూర్పు గంగవరం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ బి రత్నం ,వైద్యురాలు డాక్టర్ మౌనిక, వైద్యశాల ఆవరణలో, ప్రభుత్వ పాఠశాలలో నులిపురుగు నివారణ మందులు వేశారు. అదేవిధంగా తాళ్లూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ కే ఖాదర్ మస్తాన్ బి ఆధ్వర్యంలో వైద్యశాల వద్ద, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను అందించారు. ఈఓఆర్‌డి కేజిఎస్ రాజు, తూర్పు గంగవరం సర్పంచ్ ఇమ్మానుయేల్, వైసీపీ నాయకులు గోపి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, తదితరులు నులి పురుగు నివారణ దినోత్సవంలో పాల్గొని బాల బాలికలకు మందులు అందించారు. ఈ కార్యక్రమాల్లో వైద్య సహాయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

నమ్మినవారికి దేవుని మెండైన దీవెనలు

చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఇవాంజలిస్ట్ డీపీ యేసయ్య

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : నమ్మకముగా దేవునిపనిచేస్తే వానికి మెండైన దీవెనలు లభిస్తాయని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఇవాంజ లిస్ట్ డిపి యేసయ్య అన్నారు. పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్ పాస్టర్స్, ఇవాంజెలిస్ట్స్ వెల్ఫేర్ యూని యన్ ఆధ్వ ర్యంలో గురువారం ఎగువ చర్లపల్లిలో గురువారం సువార్తి కుల సదస్సు జరిగింది. ఈ సదస్సుకు యూనియన్ గౌరవ అధ్యక్షులు బొప్పూరి ప్రభుదాస్ అధ్యక్షత వహించారు. ఇవాంజలిస్ట్ డిపి యేసయ్యా మాట్లాడారు.

మాజీ మంత్రి శిద్దాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏల్చూరి

విశాలాంధ్ర-పామూరు : మాజీ మంత్రి శిద్ద రాఘవరావు జన్మదిన వేడుకలు ఒంగోలు వాసవి భవన్ నందు గురువారం అంగరంగ వైభవంగా కన్నుల పండగగా జరిగింది. పామూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ స్థానం చైర్మన్ యేల్చూరి బాలకొండలరావు, వాసవి క్లబ్ డిస్టిక్ ఇంచార్జ్ ముప్పసాని రాఘవ లు శిద్దా రాఘవరావు ను పుష్పగుచుముతో అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

సింగరకొండ శ్రీవీరంజనేయ స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వాదం తీసుకుంటున్న సినీ నిర్మాత, దర్శకుడు. తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి

– విశాలాంధ్ర, సింగరకొండ

దాడి చేసిన అధికార పార్టీ నేతలను అరెస్టు చేయాలి

దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు

విశాలాంధ్ర-ఒంగోలు : తమ డివిజన్లో దున్నల్ని కోసి, మాంసం వ్యాపారం చేసుకుంటూ, మామూలు ఇవ్వని మాదిగ యువకులపై దాడి చేసిన, వైసీపీ నేతలపై, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలులో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న తన కార్యాలయం వద్ద బాధితులతో కలిసి నీలం నాగేంద్ర నిరసన చేపట్టారు. నాగేంద్ర మాట్లాడుతూ, చిలకలూరిపేటకు చెందిన నందిగామ రాజు ఒంగోలు వడ్డి పాలెంలో తన్నీరు బసవయ్య స్థలంలో షెడ్డు నిర్మించుకొని, దున్న మాంసం వ్యాపారం చేస్తున్నాడన్నారు. 31వ డివిజన్లో దున్నల్ని కోసి, మాంసం వ్యాపారం చేసుకోవాలంటే, తమకు లక్ష రూపాయలు అడ్వాన్సు, ప్రతినెలా చెరో 15 వేల రూపాయల మామూలు ఇవ్వాలని నందిగామ రాజును మాజీ కౌన్సిలర్ గుంజి ఏడుకొండలు, ప్రస్తుత 31 డివిజన్ కార్పొరేటర్ నాగజ్యోతి భర్త తన్నీరు నాగేశ్వరరావులు డిమాండ్ చేశారన్నారు. రాజు అంగీకరించకపోవడంతో, మున్సిపల్ సిబ్బందిని దున్న మాంసం షెడ్ దగ్గరికి గుంజి ఏడుకొండలు, తన్నీరు నాగేశ్వరరావులు పంపారన్నారు. అభ్యంతరం చెప్పే అవకాశం లేకపోవడంతో, మున్సిపల్ సిబ్బంది వెనక్కి వెళ్ళిపోయారన్నారు. అయితే మున్సిపల్ సిబ్బందిని రాజు మేనేజ్ చేశాడని అనుమానం పెంచుకున్న గుంజి ఏడు కొండలు, మమ్మల్ని కాదని నువ్విక్కడ ఎట్లా వ్యాపారం చేస్తావో చూస్తామని రాజును బెదిరించాడన్నారు. ఆగస్టు ఆరవ తేదీ ఆదివారం కటింగ్ మీట్ తీసుకొని ఆటోలో వెళుతున్న నందిగామ రాజు, తాళ్లూరి మస్తాన య్యలను గుంజి ఏడుకొండలు, తాళ్లూరి నాగేశ్వరరావులు సుమారు 20 మందికి వెంటేసుకుని వచ్చి అడ్డగిం చారన్నారు. బండి నుంచి కిందకు లాగి రాజు, మస్తానయ్యలను తీవ్రంగా కొట్టారన్నారు.

ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా సురేష్ బాబు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా ఉప్పు గుండూరు గ్రామానికి చెందిన కొంజేటీ వెంకట సురేష్ బాబు ఎన్నికయ్యారు. గురువారం ఒంగోలులోని వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన సభలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు చేతుల మీదుగా సురేష్ బాబుకు నియామక పత్రం అందజేశారు. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల సాధనలో ముందుండి పరిష్కారం దిశగా పనిచేస్తున్న సురేష్ బాబు అంచలం చెలుగా ఎదగటం సంతోషకరమన్నారు. వాసవి క్లబ్‌లో మండల అధ్యక్షుడు నుండి ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులుగా ఎదిగిన సురేష్ బాబును ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేయటం సంతోషిం చదగ్గ విషయ మన్నారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి సభ్యుల ఉన్నతికి పాటు పడాలని ఆకాంక్షించారు. తనపై నమ్మ కంతో అప్పగించిన పదవితో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు కొంజేటి వెంకట సురేష్ బాబు తెలిపారు. ఆర్య వైశ్య యువజన సంఘం నాగులుప్పల పాడు మండల కన్వీనర్‌గా ఉప్పు గుండూరుకు చెందిన అమర వేణును సమావేశంలో ఎంపిక చేశారు. కార్య క్రమంలో అన్నా కృష్ణ చైతన్య, పల్లపోతు వెంకటేశ్వర్లు, జలదంకి కృష్ణారావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రావూరి కాశీ జనార్ధన్, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం పెద్ద దోర్నాల ఉన్నత పాఠశాల నందు పెద్ద దోర్నాల గ్రామ పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ మాత్రలు విద్యార్థులకు మ్రింగించటము జరిగినది. భాగంగా విద్యార్థులకు నులి పురుగులు వల్ల కలిగే దుష్పరిణామాలను గురించి వివరించటం జరిగినది. వ్యక్తిగత పరిశుభ్రత గురించి చేతులు పరిశుభ్రత గురించి తెలియ చేయటం జరిగినది. ఈ కర్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధనోపాధ్యాయుడు నారాయణ రెడ్డి,వైద్య సిబ్బంది. జె.వెంకటేశ్వర రెడ్డి,ఏ.భరత్ భూషణ్,ఆరోగ్య మిత్ర లు డి.రాంబాబు, బి.చంద్ర శేఖర్ పాఠశాల ఉపాధ్యాయులు పాలుగొనటం జరిగినది.

నులుపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఏపి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వైద్యాధికారి ఎస్సీ బాలయ్య మింగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి బాలయ్య మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మాత్రలు మింగటం వలన విద్యార్థుల్లోని నులిపురుగులు ఏలిక పాములు నశించి రక్తహీనత తగ్గి విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరోగ్యంగా ఉండడం వలన జ్ఞానం బుద్ధి పెంపొంది చదువులు పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్ కే దాంగే షరీఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాయం కాశిరెడ్డి ఉపాధ్యాయుడు డాక్టర్ ఎస్ కే జి మస్తాన్ రహీం సాయి లక్ష్మి పాల్గొన్నారు.

డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలో తంగిరాలపల్లి గ్రామంలో ఆర్ ఎఫ్ మరియు ఎపర్ట్ వారీ అద్వర్యంలో డిజిటల్ అక్షరాస్యత మరియు ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ గురువారం నిర్వహించారు. పిసి జిగీషా మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ మహిళలను మొదటి స్థానంలో ఉండేలా సభ్యులుగా తీర్చిదిద్దడమే శిక్షణలో ప్రధానాంశం అని తెలిపారు. శివ మాట్లాడుతూ డిజిటల్ అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యత గురించి ఎస్‌హెచ్‌జి మహిళా సభ్యులకు వివరించి వీడియోలను ప్రదర్శించడం ద్వారా మహిళలకు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

మాభూమి - నాదేశం

విశాలాంధ్ర-పెద్దారవీడు : ఆజాద్ కా అమృత్ మహోత్సవం లో భాగంగా పెద్దారవీడు మండలం బద్వీడు చెర్లోపల్లి గ్రామం నందు మాభూమి నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నాసర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా నూతనంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు అనంతరం హైస్కూల్ నందు మొక్కలు నాటారు. సర్పంచ్ ఆకుమల్ల శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ ఏపీఓ సాంబశివయ్య, ఏపిఎం శ్రీనివాసులు, బాల కోటయ్య, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు మెంబర్ల ఎన్నికకు నామినేషన్లు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు మండలంలోని పలు పంచాయతీలోని ఖాళీగా ఉన్న వార్డు మెంబర్లు ఎన్నికకు ఆసక్తిగల అభ్యర్థులు ఆయా సచివాలయాల్లో నామినేషన్లు వేశారు. పసుపుగల్లు పంచాయతీ పరిధిలో గల చింతలపూడి 11వ వార్డు మెంబర్ ఖాళీగా ఏర్పడడంతో అవార్డు ఎన్నికకు మహిళ అభ్యర్థిగా సంగు విజయలక్ష్మి, పోచిపోకు మౌలిక నామినేషన్ వేశారు. ముండ్లమూరు పంచాయతీ పరిధిలోని వేంపాడు గ్రామంలో 11వ వార్డు కాళీ ఏర్పడడంతో అవార్డు మహిళా అభ్యర్థిగా గండి మరియమ్మ నామినేషన్ వేశారు. భీమవరం గ్రామంలో రెండవ వార్డు ఖాళీ ఏర్పడడంతో అవార్డు మహిళా అభ్యర్థిగా గుంటూరు నాగేంద్ర, వల్లెపు రమాదేవి నామినేషన్లు వేశారు పంచాయతీ ఎన్నికల అధికారులుగా పసుపుగల్లు కు ఎండి ఫారుక్, భీమవరం కే వెంకటేశ్వర్లు, ముండ్లమూరుకు ఎం వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారులుగా పర్యవేక్షించారు.